:: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం" ::

:: రచన : శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన – 07.12.2021 ::

:: గానం : ప్రొ॥ ద్వారం లక్ష్మి, శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం ::

**01.** పల్లవి : రామ రామచంద్ర రాఘవా । రాజీవలోచన రాఘవా ।
సౌమిత్రి భరత శత్రుఘ్నులతోడ । జయమందు దశరథ రాఘవా ॥

॥ రామ ॥

**02.** చరణం : శిరసు కూఁకటుల రాఘవా । చిన్నారి పొన్నారి రాఘవా ।
గరిమనా వయసునఁ తాటకిఁ జంపిన కౌసల్యానందన రాఘవా ।
అరిది యజ్ఞముగాచు రాఘవా । అట్లె హరువిల్లు విఱిచిన రాఘవా ।
సిరులతో జనకుని ఇంటను జానకిఁ చెలఁగి పెండ్లాడిన రాఘవా ॥

॥ రామ ॥

**03.** చరణం : మలయు నయోధ్యా రాఘవా । మాయామృగాంతక రాఘవా ।
చెలఁగి చుప్పనాతి గర్వమడఁచి । దైత్యసేనలఁ జంపిన రాఘవా ।
సొలసి వాలిఁజంపి రాఘవా । దండి సుగ్రీవునేలిన రాఘవా ।
జలధి బంధించిన రాఘవా । లంక సంహరించిన రాఘవా ॥

॥ రామ ॥

**04.** చరణం : దేవతలు చూడ రాఘవా । నీవు దేవేంద్రు రథమెక్కి రాఘవా ।
రావణాదులనుఁ జంపి । విభీషణు రాజ్యమేలించిన రాఘవా ।
వేవేగ మరలి రాఘవా । వచ్చి విజయ పట్టమేలి రాఘవా ।
శ్రీ వేంకటగిరిమీఁద అభయము చేరి మాకిచ్చిన రాఘవ ॥

॥ రామ ॥

\- - -